ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. NEET అంశంపై ప్రతిపక్షాల ఆందోళనల మధ్య లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.
2. కేరళ పేరు మార్పు బిల్లు 2026, జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ సవరణ బిల్లు 2026ను పరిశీలన, ఆమోదం కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.
3. పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య 132కి పెరిగింది. 570 మందికి పైగా గాయపడ్డారు.
4. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

----------------------------------

**REV. LS - RS -ADJOURN**

NEET అంశంపై విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగిన పోలీసుల చర్యలతో సహా పలు అంశాలపై ప్రతిపక్షాల ఆందోళనల మధ్య లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకూ, రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు, స్పీకర్ ప్రశ్నోత్తరాల సమయం చేపట్టడానికి ప్రయత్నించారు, అయితే ప్రతిపక్ష సభ్యులు విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసు చర్యల అంశాన్ని లేవనెత్తారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అయితే విద్యార్థులకు సంబంధించిన అంశంపై సమాధానం ఇచ్చేందుకు హోంమంత్రి అమిత్ షా సిద్ధంగా ఉన్నారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు నిన్ననే స్పష్టం

చేశారని బిర్లా గుర్తుచేశారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆయన ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జవాబుదారీతనాన్ని నిర్ధారించే అత్యంత కీలకమైన సమయం క్వశ్చన్ అవర్ అని స్పీకర్ తెలిపారు. సభలోకి ప్లకార్డులు, బ్యానర్లు తీసుకురావడం పార్లమెంటరీ మర్యాదలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

**BYTE - OM BIRLA**

సభలో నిరంతరం అంతరాయాలు కలుగుతుండటంపై స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికి గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.  అలాగే ఇదే అంశంపై రాజ్యసభను కూడా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఉదయం 11 గంటలకు సభ సమావేశమైనప్పుడు, మంత్రులు తమ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పత్రాలను సభ ముందు ఉంచారు. గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్, రవాణా, పర్యాటకం, సంస్కృతి, సామాజిక న్యాయం, సాధికారతకు సంబంధించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నివేదికలను కూడా సభకు సమర్పించారు. ప్రతిపక్షాల ఆందోళనల మధ్య, ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ జీరో అవర్ చేపట్టారు, అయితే BJDకి చెందిన డాక్టర్ సంతృప్త మిశ్రా మాత్రమే ప్రజా ప్రాముఖ్యత కలిగిన అంశాన్ని లేవనెత్తారు. అయితే ప్రతిపక్షాల గందగరోళం మధ్య, ఛైర్మన్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

**-------------------------**

**JHARKHAND PROTEST**

జార్ఖండ్‌లో నిన్న విద్యార్థులు చేపట్టిన అసెంబ్లీ మార్చ్ లో పాల్గొన్న సమయంలో ఆరోగ్యం క్షీణించడంతో విద్యార్థి నిరసన నాయకుడు దేవేంద్ర నాథ్ మహతోను ఆసుపత్రిలో చేర్చారు. రక్తంలో చక్కెర స్థాయి  ఒక్కసారిగా పడిపోవడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. రాష్ట్రంలో నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ మహతో తొమ్మిది

రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. జార్ఖండ్ అసెంబ్లీ సమీపంలో జరిగిన పోలీసు లాఠీఛార్జీలో తాను గాయపడినట్లు ఆయన ఆరోపించారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జీని నిరసిస్తూ జార్ఖండ్‌లో బీజేపీ ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చింది. ఈరోజు ఉదయం 8 గంటల నుండి అర్ధరాత్రి వరకు బంద్ అమల్లో ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిత్య సాహు తెలిపారు. అయితే, అన్ని అత్యవసర సేవలను ఈ బంద్ నుండి మినహాయించినట్లు ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**PARLIAMENT TODAY**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు లోక్‌సభలో కేరళ పేరు మార్పు బిల్లు 2026, జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ సవరణ బిల్లు 2026ను పరిశీలన, ఆమోదం కోసం ప్రవేశపెట్టనున్నారు. కేరళ రాష్ట్ర పేరును మార్చాలని కోరుతూ ఉద్దేశించిన బిల్లును పరిశీలించడానికి అమిత్ షా ఒక తీర్మానాన్ని ప్రవేశపెడతారు. అలాగే, 1962 నాటి జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చట్టాన్ని మరింత సవరించడానికి ఉద్దేశించిన జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ సవరణ బిల్లు 2026ను కూడా ఆయన ప్రవేశపెడతారు. మరోవైపు, రాజ్యసభలో 'ట్రిబ్యునల్స్ రిఫార్మ్స్ బిల్లు 2026 పరిశీలన, ఆమోదం కోసం కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెడతారు.

**NSD**

---------------------------

**REV. COLOMBIA EARTHQUAKE**

పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా మృతుల సంఖ్య 132కి పెరిగింది. 570 మందికి పైగా గాయపడ్డారు. రాజధాని బొగోటాకు సుమారు 400

కిలోమీటర్ల దూరంలో చోకో ప్రాంతంలోని 'శాన్ జోస్ డెల్ పాల్మార్' సమీపంలో భూప్రకంపన కేంద్రం ఉంది. ఈ భూకంపం వల్ల వందలాది భవనాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారు. వారి కోసం రెస్క్యూ బృందాలు, స్థానిక ప్రజలు శిథిలాల మధ్య గాలిస్తున్నారు. సహాయక, పునరావాస చర్యల కోసం నిధులను వేగవంతం చేయడానికి కొలంబియా అధ్యక్షుడు అబెల్లార్డో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. పెరీరా, కిబ్డో, కాలి, మానిజాలేస్ వంటి నగరాల్లో ఈ భూకంపం వల్ల నష్టం వాటిల్లింది. గత దశాబ్ద కాలంలో కొలంబిటాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపంగా అధికారులు దీనిని అభివర్ణించారు.

**NSD**

**--------------------------**

**REV. NDA MANGAL MILAN**

న్యూఢిల్లీలోని పార్లమెంటు భవన ప్రాంగణంలో ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ వారపు సమావేశం మంగళ మిలన్ ఈరోజు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఇతర ఎన్‌డీఏ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**--------------------------**

**HOME AFFAIRS-PORTS**

ఈ-వీసా కలిగి ఉన్న విదేశీయులు భారతదేశంలోకి ప్రవేశించడానికి వీలుగా ప్రభుత్వం మరో పదకొండు అంతర్జాతీయ ఓడరేవులు, ప్రవేశ మార్గాలను గుర్తించింది. ఇందులో తొమ్మిది ల్యాండ్ పోర్ట్ లు, రెండు విమానాశ్రయాలు ఉన్నట్లు హోంశాఖ తెలిపింది. భోపాల్, తిరుపతి విమానాశ్రయాలు, అలాగే అట్టారి, అగర్తల ల్యాండ్ పోర్ట్ లు ఇందులో ఉన్నాయి.

**NSD**

--------------------------

**IMD- WEATHER**

రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ  రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్ము-కశ్మీర్, లద్దాఖ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల పాటు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. మరోవైపు ఈ నెల 16వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, బీహార్‌లలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్‌లలో కూడా రాబోయే 2-3 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

--------------------------

**SHIVRAJ CHOUHAN-ICAR**

స్కాలర్‌షిప్‌లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, విద్యను బలోపేతం చేసి, ఆచరణాత్మక అభ్యాసం, గొప్ప అవకాశాలతో అనుసంధానించడానికి ఒక ముఖ్యమైన సాధనమని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫెలోషిప్ నిధులను మంత్రి విడుదల చేశారు.

**NSD**

--------------------------

**GAURAV:NAVNEET DPP 11.08.2026**

**REV. LS - RS -ADJOURN**

Lok Sabha has been adjourned till 2:00 PM and Rajya Sabha till 12 noon following opposition uproar over several issues, including alleged police action during students' protests over the NEET issue.

When the Lok Sabha assembled at 11 AM, Lok Sabha Speaker tried to take up the Question Hour, but the opposition members raised the issue of alleged police action during students' protests. The opposition members were demanding a statement from Union Home Minister Amit Shah in this regard.

Mr Birla said that Parliamentary Affairs Minister Kiren Rijiju had yesterday made it clear that Union Home Minister Amit Shah is ready to respond to the issue concerning students. He appealed to opposition members to cooperate in the smooth functioning of the House. The Speaker said that Question Hour is the most important time as it ensures government accountability. He said that bringing placards and banners into the House is not in accordance with parliamentary decorum.

**(BYTE - OM BIRLA)**

The Speaker expressed concern over repeated disruptions, saying that he is personally saddened over the continuous disruption in the House. Mr Birla repeatedly appealed to all the opposition Members to cooperate in ensuring the smooth conduct of proceedings. As the pandemonium continued, the Speaker adjourned the House till 2:00 PM.

The Rajya Sabha has also been adjourned till 12 noon over the same issue. When the House met at 11:00 AM, the Ministers laid papers of their concerned Ministry on the table of the House. The reports of the department-related Parliamentary Standing Committee on Housing and Urban Affairs, Rural Development and Panchayati Raj, Transport, Tourism and Culture, and Social Justice and Empowerment were also tabled. Amid opposition uproar, Chairman C P Radhakrishnan took up the Zero Hour, but only Dr Santrupt Mishra of BJD raised the issue of public importance. Amidst din, the Chairman adjourned the House till 12 noon.

**<<>>DIPENDRA/ANAND/MAIL/1147**

**GAURAV DP-I 11.08.2026**

**REV. NDA MANGAL MILAN**

**The NDA Parliamentary Party's weekly meeting, 'Mangal Milan', was held today at the Parliament House premises in New Delhi.** Prime Minister Narendra Modi, Home Minister Amit Shah, BJP President Nitin Nabin and other NDA leaders waved Tiranga during the meeting.

**<><>AKSHIT/ ANKIT/1022 hrs**

**SJ MP-I 11.08.2026**

**PARLIAMENT TODAY**

Union Home Minister Amit Shah is scheduled to move the Kerala (Alteration of Name) Bill, 2026 and the National Co-operative Development Corporation (Amendment) Bill, 2026 for consideration and passing in the Lok Sabha today. Mr Shah will move a motion for consideration of the Bill seeking to alter the name of the State of Kerala. He will also move the National Co-operative Development Corporation (Amendment) Bill, 2026, which seeks to further amend the National Co-operative Development Corporation Act, 1962.

Rajya Sabha is scheduled to take up the Tribunals Reforms Bill, 2026 for consideration and passing. Minister of State for Law and Justice Arjun Ram Meghwal will move Bill. The bill aims to improve efficiency, ensure independence, transparency, and uniformity in the qualifications, appointment of service of Chairpersons and Members of various Tribunals as well as the administration and functioning of the Tribunals. The legislation also proposes to establish a National Tribunals Commission.

**<><>DIPENDRA/ISHANI/0738HRS**

**SJ MP-II**

**11-08-26**

**REV. COLOMBIA EARTHQUAKE**

The death toll from a magnitude-7.4 earthquake that struck western Colombia on Monday has risen to 132, with more than 570 others injured. According to the US Geological Survey, the earthquake struck on Monday, with its epicentre near San Jose del Palmar in the Choco region, about 400 kilometres west of the capital, Bogota. The quake damaged hundreds of buildings and trapped several people under debris. Rescue teams and local residents searched through the rubble for survivors. Colombian President Abelardo de la Espriella declared an emergency to speed up funding for

relief and recovery operations. He said the government would provide all possible assistance to those affected. More than 20 municipalities across the country have reportedly been affected. The earthquake caused damage in cities including Pereira, Quibdo, Cali and Manizales. The tremors were also felt in neighbouring Ecuador and Panama, though no major damage was reported there. Authorities have warned of possible aftershocks and are continuing rescue and relief operations. Officials described it as the most powerful earthquake to hit Colombia in the last decade.

**SANSKAR/PTI/IANS/0650HRS**

**SJ MP-I 11.08.2026**

**IMD- WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall in Rajasthan and West Madhya Pradesh for today. The Met department has forecast heavy to very heavy rainfall over Gujarat, Himachal Pradesh, Uttarakhand and West Uttar Pradesh for the next two days.

The Weather agency has predicted heavy rainfall conditions in Delhi, Haryana, Chandigarh, Punjab, Chhattisgarh, Coastal Andhra Pradesh, East Madhya Pradesh, Jammu and Kashmir, Ladakh, Madhya Maharashtra, Odisha, and West Rajasthan for today. Similar weather conditions are likely to prevail over the North Eastern Region today.

IMD has also forecast thunderstorms over the Andaman and Nicobar Islands for the next two to three days. Meanwhile, thunderstorms accompanied by lightning and gusty winds are expected to prevail over Andhra Pradesh, East Uttar Pradesh, Jharkhand, Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal and Bihar till the 16th of this month. It added that Lakshadweep, Madhya Pradesh, Odisha, Telangana, West Bengal, Sikkim, West Rajasthan, West Uttar Pradesh, Chhattisgarh and Uttarakhand are also likely to witness thunderstorms accompanied by lightning and gusty winds for the next two to three days.

**<><>ISHANI/0736HRS**

**SJ::SUMIT MP-I**
**11.08.2026**

**JHARKHAND PROTEST**

Jharkhand student protest leader Devendra Nath Mahto has been hospitalised after his health deteriorated while taking part in the student-led Assembly march in Ranchi yeaterday. Doctors described his condition as critical after a drastic drop in his blood sugar level. Mr Mahto has been on a hunger strike for nine days over alleged irregularities in recruitment examinations in the state. Mr Mahto claims to have been injured during a police lathi-charge near the Jharkhand Assembly.

The BJP has called for a Jharkhand bandh today to protest against "police atrocities" and lathi-charge on students agitating. BJP state president Aditya Sahu said the bandh will be effective from 8 am till midnight today. He said, all essential services, however, are excluded from the purview of the shutdown.

Several agitators and four policemen were injured during a clash near the Jharkhand assembly yesterday, as police used water cannons, tear gas and lathi-charged job aspirants. The clash took place after the protesters breached multiple barricades near the Jharkhand Vidhan Sabha.

**<><>NET/ 0650/HRS**

**SJ MP-I 11.08.2026**

**HOME AFFAIRS-PORTS**

The Government has notified eleven more International Ports, enabling E-visa holder foreigners to enter India. The Home Ministry said that it includes nine land ports and two airports. This includes airports at Bhopal and Tirupati, and land ports at Attari and Agartala. The Ministry said that the addition of ports further enhances the attractiveness and utility of electronic visa. It noted that India provides approximately 95 percent E-visas applications in less than 72 hours. With the latest addition, the total number of International Ports enabling entry of E-Visa-holder foreigners has increased to 88, including 37 airports, 38 seaports and 13 land ports. **RISHU/PRIYA/0443/HRS**